ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

# రచన

ఇంటింటి పత్రిక

ఫిబ్రవరి 2005
100 పేజీలు
రు. 20/- :: US $ 6



**కథాపీఠం కథ : ఎండ్‌గేమ్ : డా॥ ఎ. సుబ్బారావు**

**ప్రత్యేక రచన : నందక రాజ్యము (తొలి తెలుగు సాంఘిక నాటకము) - రచయిత - శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రి : ఎలక్ట్రాన్**

సంపుటి : 4
సంచిక : 11
ఫిబ్రవరి: 2005

# రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : సౌందర్యహేల  చిత్రకారుడు : ప్రసాద్



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net  www.rachana.net



సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం :: ఎండ్‌గేమ్ - డా॥ ఎ. సుబ్బారావు ... 62
ఫిరంగిలో జ్వరం - సింగమనేని నారాయణ ... 73
అనగనగా ఒక మంచి కథ (చాలా పెద్ద కథ)
ఔరా - పోరంకి దక్షిణామూర్తి ... 82
కుక్కగారు - సి.వి. శాస్త్రి ... 92

## కవితాలంకారికులు

సిరివెళ్ళ విజయభాస్కర్ ... 2
చెరుకూరి రమాదేవి ... 25
శిష్టా విజయ ... 61

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

## ప్రత్యేక రచన

నన్నయ, బి.ఏ. - ఎలక్ట్రాన్ ... 32

## సీరియల్ రచనలు

వై.రాంబాబు & శాయి కథలు - నేపథ్యం ... 11
ఇంత రక్తపాతం ఎందుకు? ... 19
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి
హౌస్ సర్జన్ - కొమ్మూరి వేణుగోపాలరావు... 35
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 7
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి
సాహితీవైద్యం - వసుంధర ... 26
రచనా సమీక్ష ... 95

## విశేష రచన

తొలి తెలుగు కథానాయిక - కంపల్లె రవిచంద్రన్ ... 90



శ్రీ పార్థివనామ సంవత్సర ఉగాది సంచికలో ప్రారంభం....

పూర్తిగా తెలంగాణా జానపదుల
వాడుక భాషలో రాసిన తొలి తెలుగు నవల
**"ముత్యాల పందిరి"**
రచన : డా॥ పోరంకి దక్షిణామూర్తి

**అమృత వర్షిణి**
కె.వి.రమణ

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




**మీ దగ్గిరగానీ, మీకు అందుబాటులోగానీ 'బాల' ప్రారంభ (ఆగస్టు 1945) సంచిక ఉన్నదా?**

తెలుగులో బాల సాహిత్యానికి ప్రతీక 'బాల' మాసపత్రిక అన్నది ఈనాటి పెద్దలైన అలనాటి బాలలందరకూ తెలిసిన విషయమే! ఆ పత్రిక వ్యవస్థాపక సంపాదకులైన శ్రీ న్యాయపతి రాఘవరావుగారి శతజయంతి వేడుకలు ఏప్రిల్ 23న హైదరాబాద్‌లో జరుగనున్నాయి.

బాలల పఠనాసక్తికి అజరామరమైన సేవ చేసిన 'బాల' మాసపత్రికను మళ్ళీ అందరికీ అపురూపమైన జ్ఞాపకంగా మిగల్చాలన్న ఆలోచన కార్యరూపం దాలుస్తోంది. 1945 ఆగస్టు నుండి 1959 సెప్టెంబర్ వరకూ ప్రచురింపబడిన 'బాల' సంచికల నుండి ఎంపిక చేసిన కొన్ని రచనలతో వెయ్యిన్నూటపదహారు పేజీలకు తగ్గని సంపుటిని ప్రచురించే ప్రయత్నం 'వాహిని బుక్ ట్రస్ట్' చేపట్టింది. ఆ క్రమంలో ప్రారంభ సంచికను, చివరి సంచికనూ పూర్తిగా ఆ సంపుటిలో చేర్చాలన్నది మా అభిలాష. 'ఆంధ్ర బాలానంద సంఘం' వారు తాము జాగ్రత్త చేసిన 'బాల' సంచికలు అందజేశారు. అయితే అందులో ప్రారంభ సంచిక 57వ పేజీ నుంచి మాత్రమే లభ్యం. ఆ సంచిక కోసం అన్ని రకాల ప్రయత్నాలూ చేస్తున్నాము. అందులో భాగంగానే ఈ విన్నపం. రచనాభిమానుల్లో ఎవరైనా ఈ విషయంలో సాయపడగలరేమోనన్న చిరు ఆశ!

'బాల' విహంగ వీక్షణ సంపుటి గురించిన మరిన్ని వివరాలూ, ప్రి పబ్లికేషన్ కొనుగోలు వివరాలూ వచ్చే సంచికలో.....

**147**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



నవంబరు సంచిక సంపాదకీయం చదివి ఈ ఉత్తరం రాస్తున్నాను. నేను 1948-52 సంవత్సరాల మధ్య కాలేజీలో చదివేటప్పుడు 'ఉష' అనే మాసపత్రిక కొద్దికాలమే ప్రచురితమైంది. 'కామినీ కౌశల్' అనే హిందీ సినిమా నటి ముఖ చిత్రంతో ఉన్న పత్రికను ఆ ముఖచిత్రం కొరకు చాలాకాలం నా వద్ద ఉంచాను. 'షహీద్' అనే హిందీ సినిమా విడుదల తరువాత కామినీ కౌశల్‌కు మంచి పేరు వచ్చింది. ఆ తర్వాత వచ్చిన పత్రిక అది. బహుశా అది మొదటి సంచిక అనుకుంటాను. సంపాదకులు ఎవరైనదీ గుర్తు లేదు.

***- కణుగుల వేంకటరావు** (శ్రీకాకుళం)*

చందా పొడిగింపునకు డి.డి. తీసి పంపించడంలో జాప్యం జరిగినందుకు నన్ను మన్నించవలెను. నేను చాలా సంవత్సరాల నుంచి 'రచన' పుస్తకాలు చదువుతున్నాను. పరాయి రాష్ట్రంలో, స్వభాషతో పలకరించే ఏకైక నేస్తము 'రచన'. ఈ మధ్యకాలంలో సామాజిక స్పృహ ఎక్కువగా ఉన్న కథలు, 'రచన'లో ప్రచురిస్తున్నారు. 'మిధునము' లాంటి మంచి కథలు ప్రచురించిన, 'రచన'లో ఇలాంటి కథలు చదువుతుంటే మనసు బాధతో పీకినట్లనిపిస్తున్నది. కనుక, అన్నీ, అలాంటి కథలు కాకుండా, హాస్యపరం గాను, ఆహ్లాదకరంగాను ఉండే కథలు కూడా ప్రచురిస్తే బాగుంటుంది.

**- ఎస్.పి.ఎస్. సుబ్రహ్మణ్యం** (చెన్నై)

మహిషాసుర మర్దిని ముఖచిత్రంతో వెలువడిన అక్టోబర్ నెల 'రచన' అందినది. బెంగాలీ 'దేశ్' గురించి ప్రస్తావించిన మీరు అందరి తెలుగువారిలాగే మన దీపావళి 'జ్యోతి'ని మరిచిపోయి మన తెలుగువాళ్ళ చైతన్యాన్ని చీకటిలో వెతకడం చాలా విచారించవలసిన విషయం. మంచి పత్రిక, రచనలకు పాఠకులు ఎప్పుడూ ఉంటారనే సత్యాన్ని మీ రచనే నిరూపి స్తుంది కదా!

'రచన' కోసమే నేను ఓ మారుమూల పల్లె నుంచి 35 కి.మీ.ల దూరంలో ఉన్న గుంతకల్ రైల్వేస్టేషన్‌కి వెళ్ళి (ప్లాట్‌ఫారమ్ టికెట్ తీసుకొని మరీ) దొరికితే ఆనందించి, ఇంకా రాకపోతే విచారించి, అయిపోతే బాధపడిన సందర్భాలు ఎన్నో. చందా విషయం మీరు చెప్పవచ్చు కానీ అప్పట్లో అదీ సరదానే. ఇప్పుడు చందాదారుడ్నే కానీ ఢిల్లీ నుంచి విశాఖపట్నం యాత్రలో ఏ భోపాల్‌లోనో, నాగపూర్‌లోనో కనపడే 'రచన' ఢిల్లీ చాందినీ చౌక్ రస్తాలో హఠాత్తుగా కనపడే మా మేనత్త కొడుకులా ఉషారు ఉరుకులెత్తిస్విదూ...

నేను 'రచన'కి మొదటి సంచిక నుంచి పాఠకుడ్ని. విశాఖ గొప్పల్లో సముద్రము, శ్రీశ్రీ, రావిశాస్త్రి లాంటి (మహానుభావులతో) అలంకారాలతో పాటు రచనా ఇక్కడినించే అని అందరితో చెప్పుకున్న పాఠకుడ్నే. మంచి పుస్తకాన్ని బెంగాలీలు, గుజరాతీలే కాదు... నాలాంటి సామాన్య తెలుగు పాఠకుడూ ఎప్పుడూ కోరుకుంటాడు. కొని చదివే తెలుగు పాఠకుడూ ఎప్పుడూ ఉన్నాడు. మరి కొనిపించి చదివించే పుస్తకాలను వదిలి మరిన్ని పాఠకులను తయారుచెయ్యవలసిన బాధ్యత సాహిత్యరంగానిదే. ఎదురుచూడవలసిన బాధ్యత మీది కాదు మాది.

**- కె.ఎస్.ఎన్. మూర్తి** (కొత్తఢిల్లీ)

అక్టోబర్ 'రచన' 'సాహితీవైద్యం'లో ఎస్.వి., టారిటౌన్....... అమెరికా గారి ఉత్తరంలో "అమెరికా తెలుగు సంఘాల వాళ్ళు భోగిమంటలు, హరిదాసులు, పిడకలు అని చెబుతుంటే జాలి వేస్తుంది. ఈ తెలుగువాళ్ళ మైండ్ 'ఫ్రీజ్' అయి పోయింది" అని చదువుతుంటే చాలా బాధ కలిగింది. భోగిమంటలు, హరి దాసులు, పిడకలు తెలుగువాళ్ళ సంస్కృతీ సంప్రదాయాలు. రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు వారి ఆస్తి. ఇవి తెలుగు గ్రామీణ ప్రజల తీపి గుర్తులు. ఈ తెలుగు గడ్డపై పుట్టిన ప్రతి వ్యక్తీ వీటిని ప్రాణప్రదంగా చూసుకుం టాడు.

వీటన్నిటినీ వదిలి పరాయి దేశంలో వుంటున్న తెలుగువారు, సమయ సందర్భాలలో గుర్తు చేసుకుంటూండడం అక్కడున్న తెలుగువారే కాదు, ఇక్కడున్న 8 కోట్ల తెలుగువారూ గర్వించదగ్గ అంశం.

కానీ వీటన్నిటినీ 'ట్రాష్', 'మైండ్ ఫ్రీజ్' లాంటి మాటలతో కొట్టివేయడం ఏ సంస్కృతి, ఏ సంప్రదాయం? పాచి ముఖంతో కాఫీలు తాగే వారిదా? పిజ్జాలు, హాంబర్గర్లు, విషాలు నిండిన 'కోలా'లు తాగేవారి సంస్కృతా? కన్నతల్లినీ, మాతృ భూమినీ మరచి పోయేవారిదా?

తమిళుడైన మన ఆర్థిక మంత్రి అమెరికా వచ్చినా 'లుంగీ కట్టు' వదలరే? అందుకే తమిళ భాష, సంస్కృతి అంత గొప్పగా అజరామరంగా వున్నాయి.

మన తెలుగువాళ్ళే లేనిపోని గొప్పలకు పోయి తామేమిటో, తమ మూలాలేమిటో మరచిపోయి ప్రవర్తిస్తుంటారు. అందుకే ఈ మధ్య యునైటెడ్ నేషన్స్ ప్రచురించిన '*అంతరించిపోయే ప్రమాదం*' ఉన్న భాషలలో తెలుగు కూడా చేర్చబడింది.

ముఖ్యంగా 'రచన'లో ఇలాంటి ఉత్తరం ప్రచురింపబడడం, అది నేను చదవడం దురదృష్టంగా భావిస్తున్నాను.

*"మా తెలుగు తల్లికి మల్లెపూదండ,*
*మా కన్నతల్లికి మంగళారతులు..."*
క్షమించు... తెలుగు తల్లీ....

***- కేతవరపు వేంకట రమణమూర్తి***
*(విజయవాడ)*

●




# ఎండ్ గేమ్

> *అంకితభావంతో బాధ్యతలను నిర్వహించేవారిని అంచనా వేయడానికి అహమూ, స్వార్థమూ మాత్రమే కొలబద్ధలైతే అది ఖచ్చితంగా అపార్థానికి దారితీస్తుంది. ప్రస్తుతం మన కుటుంబ వ్యవస్థలోనూ, సమాజంలోనూ అదే జరుగుతూ అంకితభావాన్ని నీరసపరుస్తోంది.* – వసుంధర

'సీట్ బెల్ట్ పెట్టుకోండి. కూర్చున్న కుర్చీలని నిలువుగా ఉంచండి. విమానం కెన్నెడీ ఎయిర్‌పోర్ట్ దిశలో దిగడం ఆరంభమైంది. ఇంకో ఇరవై నిముషాలలో భూమి మీద వాలుతాం. ఎలక్ట్రానిక్ పనిముట్లని ఎయిర్‌పోర్ట్ లౌంజ్‌లోనికి వెళ్ళేంతవరకు ఆపేయాలి', అంటున్న పైలట్ ఎనౌన్స్‌మెంట్ వినగానే సీట్ బెల్ట్ సరిగ్గా ఉందో, లేదోనని సరిచేసుకున్నాడు రమణ. ఎయిర్‌హోస్టెస్‌లు ప్రయాణీకుల దగ్గర చేరిన చెత్తా, చెదారం, సినిమా చూడడానికి ఇచ్చిన మైక్రోఫోన్‌లు తీసుకుంటూ చకచకా నడిచి వెళ్తున్నారు. తొమ్మిది గంటలు విమానంలో కూర్చున్నాక, ఎంత త్వరగా విమానం లోంచి బైటపడతామా అన్న ఆతృత చాలామందిలో కనిపించింది రమణకి. కొంతమంది, న్యూయార్క్‌లో దిగేక, నింపి ఇవ్వవలసిన కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ ఫారంలని నింపుతున్నారు.

"ఇటీవల కాలంలో న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ ఆనవాయతీలని పూర్తి చేసుకుని బైటకి రావడానికి ఒక గంటయినా పడుతుంది. తంబలు తంబలుగా తరలివచ్చే జనాల పాస్‌పోర్టులు పరిశీలించి, కంప్యూటర్‌లో వాళ్ళ గురించి ఆరా తీసి, విదేశీయుల వేలిముద్రలు తీసుకోవడానికి ఎక్కువ కాలం పట్టడంలో ఆశ్చర్యమేముంది?", అంటూ ఈ మధ్యనే అమెరికా చూసి వచ్చిన ప్రకాశ్ చెప్పిన మాటలు జ్ఞాపకానికి వచ్చేయి.

"ఇప్పుడు న్యూయార్క్‌లో సాయంకాలం నాలుగు గంటలయింది. మీ వాచీలని సరిచేసుకోండి" అన్న పైలట్ మాట వినగానే గడియారపు ముళ్ళని సరిచేసుకున్నాడు రమణ. అంటే, తను ఎయిర్‌పోర్టులోంచి బైట పడేసరికి దాదాపు సాయంకాలం ఐదు – ఐదున్నర గంటలవుతుందన్నమాట.

"ఒకవేళ నేను ఎయిర్‌పోర్టుకి రాలేకపోతే, ప్రసాద్ స్నేహితుడు వచ్చి ఎయిర్‌పోర్టులో మిమ్మల్ని కలిసి, ఇక్కడికి తీసుకువస్తాడు" అన్న కోడలు సరళ ఫోన్‌లో చెప్పినది జ్ఞాపకానికి వచ్చి, కడుపులో ఉద్భవిస్తున్న కంగారుని అణచివేసేడు రమణ.

భూమి మీద వాలేక, పెళ్ళి నడకల వేగంతో కుంటుకుంటూ విమానం గేట్ దగ్గర ఆగింది. విమానంలోంచి ప్రజలు బిలబిలా బైటపడగానే, ఇమ్మిగ్రేషన్ లౌంజ్ లోనికి చేరేరు. విశాఖపట్నంలో చిరంజీవి సినిమాకి మొదటి రోజు వచ్చిన జనాభా కంటే ఎక్కువే జనంతో లౌంజ్ కిటకిటలాడుతోంది.

"అమెరికన్ పౌరులు ఇటు", "టూరిస్ట్‌లు ఇటు", అంటూ ఇసుకవేస్తే రాలనంత జనాభాని హెచ్చరిస్తూ ప్రజలు ఎటు వెళ్ళాలో, చేతులతో చూపిస్తున్నారు అధికారులు. సుమారు ఇరవై ఐదు – ముప్ఫయి కౌంటర్లని తెరిచి ఉంచి, ప్రతీ వ్యక్తికీ కేవలం ఒక నిముషం, మహా అయితే రెండు నిముషాలలో తనిఖీ పూర్తి చేసి కస్టమ్స్ వేపు వెళ్ళమని హెచ్చరిస్తున్నారు.

పాస్‌పోర్ట్, ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఫారంలని అధికారికి అందిచ్చేడు రమణ.

"మీ చేయిని దాని మీద ఉంచండి?" అంటూ పాస్‌పోర్ట్‌ని జిరాక్స్ చేస్తూ "ఎన్నాళ్ళుంటారు ఈ దేశంలో?' అనడిగేడు ఇమ్మిగ్రేషన్ అధికారి.

"రెండు నెలల తరువాత నా తిరుగు ప్రయాణంకి టిక్కెట్ రిజర్వ్ చేయించుకున్నాను. బహుశా రెండు నెలలు ఉంటానేమో" అన్నాడు రమణ నిజం చెబుతూ.

పాస్‌పోర్టు మీద ముద్ర వేసి, "హేవ్ ఎ నైస్ స్టే" అంటూ పాస్‌పోర్ట్‌ని తిరిగి అందిచ్చేడు అధికారి.

"థాంక్స్" అంటూ లగేజ్ కోసం ముందుకు నడిచేడు రమణ. అరగంటలో కన్వేయర్ బెల్ట్ మీద కనపడిన సూట్‌కేస్ అందుకుని, ట్రాలీలో చేతి సంచీతో పాటు దానిని ఉంచి గ్రీన్ ఛేనల్ లోంచి బైటపడేందుకు ఆ దిశగా నడిచేడు. గ్రీన్ ఛేనల్ లోంచి బైటకి వెళ్ళే ప్రయాణీకుల క్యూ

డా|| ఎ. సుబ్బారావు

చేంతాడంత పొడవు వుంది. పావుగంట పట్టింది గేట్ దగ్గరకి వచ్చేసరికి.

"విత్తనాలు, పళ్ళు లాంటి పదార్థాలు ఏమైనా ఉన్నాయా?" అనడిగేడు కస్టమ్స్ అధికారి. "లేవు" అని చెప్పగానే, "దిస్ వే ప్లీజ్" అంటూ గేట్ వేపు చేయి చూపించేడు. ట్రాలీని మెల్లిగా తోసుకుంటూ బైటకి వచ్చేడు రమణ. కస్టమ్స్‌లోంచి బైటకి వచ్చిన ప్రతీ వ్యక్తి, పరిచయమైన మొహాల కోసం చూస్తూ బైటకి వస్తున్నారు. అందరి మొహాల్లో రవ్వంత సంకోచం, ఆనందం కనిపించేయి రమణకి.

"మావయ్యగారూ" అంటూ సరళ పలక రింపు వినగానే రమణ మనస్సు కుదుట పడింది.

"బాగున్నావా?" అన్న ప్రశ్నకి "ఆ!" అంటూ సమాధానమిచ్చి, ట్రాలీని రమణ వద్దంటున్నా అందుకుంది.

"ప్రయాణం సుఖంగా జరిగిందా? సీట్ బెల్ట్ పెట్టుకోండి" అంటూ కారుని రోడ్డు మీదకి మళ్ళించింది సరళ. "ప్రసాద్ ఎలా ఉన్నాడు?" అనడిగేడు రమణ.

"ఏక్సిడెంటయి నెల్లాళ్ళయింది కదా, ఫరవాలేదు, కోలుకుంటున్నారు" అన్న సగం నిరాశతోఉన్న సమాధానం విన్నాక రమణ గుండె బరువెక్కింది. కంటిలో తిరగ బోతున్న నీళ్ళని అదిమిపెట్టుకుని రోడ్డు మీదకి దృష్టి మరల్చేడు. పెద్ద పెద్ద భవ నాలు, నలభై – ఏభై అంతస్థుల ఇళ్ళు మొట్ట మొదటిసారి చూస్తున్నా ప్రసాద్ ఆలోచనల్లో మునిగి వున్న రమణలో అది ఉత్సాహాన్ని కాని, ఆసక్తిని కాని రేకెత్తించలేదు.

తనకున్న సంతానంలో ఆఖరి వాడు ప్రసాద్. రమణ మనస్సు గతంలోనికి పరిగెత్తింది.

"అబ్బ! ఎంత తెల్లగా ఉన్నాడో! పొడ వాటి కాళ్ళు. తల మీద నల్ల జుత్తుతో దొర బాబులా ఉన్నాడు" అని కేరళ రాష్ట్రానికి చెందిన నర్స్ పురిటి గదిలోంచి బైటకి వచ్చి చెబితే లోపలికి వెళ్ళి చూసేడు. తన మావ గారి పచ్చని తెలుపుతనం వచ్చినట్లుంది.



# పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు '**కథాపీఠం పురస్కారం**' (రు. 1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచు రణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమవారి తరపునగానీ అందజేయవచ్చును. అందుకుగాను రు. 1300/- పంపవలసి ఉంటుంది.

-సం.

పిడికెళ్ళు, కళ్ళు మూసుకుని, బుర్ర మెల్లిగా కదిపిన మూడవ సంతానాన్ని చూసి ముచ్చ టేసింది. అందరూ పిల్లవాడిని చూడడం అయేక, తనని దగ్గరకి పిలిచి, "ఇంటికి వెళ్ళేక కాసిన్ని మిరపకాయలు, ఉప్పుతో దిష్టి ఎవరిచేతనైనా తీయించండి" అంది భార్య రాజ్యం ఇరవై ఎనిమిదేళ్ళ క్రితం. పిచ్చి రాజ్యం, దిష్టి తీయమంది. భౌతిక శాస్త్రం బోధించే తనకి నమ్మకాలు లేక పోయినా తల్లికి రాజ్యం కోరిక వెళ్ళడిం చేడు. చూపులు, నత్రజనికామ్లం పొగలలా వ్యాపించగలవా? మరి అలాంటప్పుడు ఒకరి చూపులు ఇంకొకరికి హాని కలిగించ గలవా? గత ఇరవై ఎనిమిదేళ్ళలో అలాంటి నమ్మకాలు ఏవైనా అప్పట్లో ఉంటే, కాలంతో పాటు అవన్నీ సమూలంగా తుడిచి పెట్టుకుపోయేయి. రంగు, రూపు బాగుండడం వలనో, లేక తనకి తెలియ కుండా రాజ్యం అందిచ్చే డబ్బు వలనో, ప్రసాద్‌కి స్నేహితులు చాలా ఎక్కువ. హైస్కూల్ పూర్తయేక పై చదువు ఏం చదవాలి? అన్న ప్రశ్న ఉదయించినపుడు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో చేరమంటే పది హేడేళ్ళ ప్రసాద్ దాని మీద ఆసక్తి కనపరచ లేదు. అర్థాంతరంగా ఇంటికి వచ్చిన ఒక రోజు లోపలి గదిలో తల్లీ కొడుకులు సంభాషణ, అప్పుడే లోపలికి వచ్చిన తన చెవిని పడింది.

"నాన్నకి తెలిసింది చాలా తక్కువ. ఈ రోజుల్లో అందరూ కంప్యూటర్స్ విభాగానికి వెళ్తున్నారు. డబ్బు పెడితే నాకు కంప్యూ టర్స్‌లో సీట్ వస్తుంది. అది ఇష్టం లేక నన్ను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో చేరమం టున్నారు" అన్నాడు ప్రసాద్.

"అది అయి ఉండదురా" అంది రాజ్యం.

"అంతేనమ్మా! నీకు నాన్న ఆలోచనలు ఏమీ తెలియవు. పిల్లల్ని కనగానే సరికాదు. వాళ్ళ భవిష్యత్తు సరిగ్గా సరిదిద్దామన్న ధైర్యం లేకపోతే అనవసరంగా పిల్లల్ని నాశనం చేస్తారు" అంటూ సినిమా డైలాగ్ వినగానే తను కుంచించుకుపోయేడు.

కాస్సేపాగి, "సూర్యం అన్నయ్య మెడిసిన్ చదివినప్పుడు ఖర్చు అవలేదా? ప్రేమ పెళ్ళి అయినా, పద్మక్క పెళ్ళికి అంత కట్నం ఇచ్చి పెళ్ళి చేయవలసిన అవసరం ఏమిటి? నా దగ్గరకి వచ్చేసరికి బీద అరుపులు వచ్చేయి. ఎందుకో నాన్నకి నేనంటే పడదు" అంటూ ప్రసాద్ వాపోవడం విని తనకి ఎంతో బాధ వేసింది. సూర్యం మెడిసిన్ చదవడానికి బాగా ఖర్చయిన మాట నిజమే. మెడిసిన్ చదవడానికి సీట్ రాక లక్షల మంది అవస్థ పడుతుంటే, సీట్ వచ్చిన సూర్యాన్ని మెడిసిన్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# నన్నయ, బి.ఏ.




నన్నయగారేమిటి, బి.ఏ. ఏమిటి అని ఆశ్చర్యపడవద్దు. కొంచెం ఓపికతో చదివితే ఈ నన్నయగారి ఉదంత మేమిటో విశదమౌతుంది.

సాహిత్య ప్రక్రియ అనేది సమకాలీన సమాజ స్వరూప, స్వభావాలను ప్రతి బింబింపచేస్తుంది. చేయాలి కూడా. భాష ఛాందసంగా ఉండిపోయి, యితివృత్తాలు యితిహాసాలకీ, పురాణాలకీ పరిమితమై పోయి, సమాజం మట్టుకు ఆధునికతను సంతరించుకొంటూ ముందుకుపోతే ఆంధ్ర సాహిత్య పరిణామం ఏనాడో స్తబ్ధుగా ఉండిపోయేది. అయితే ప్రతి తరంలోనూ ఈ స్తబ్ధత అనే దుష్పరిణామం సంభవించకుండా ఎందరో కవులూ, రచయితలూ నడుం బిగిస్తోనే ఉండడం వల్ల సాహిత్యమనేది కొత్త పుంతలు తొక్కుతోంది. యిటీవలి కాలంలో ఈ పరిణామాలు చాలా తీవ్రగతిని సంభవిస్తున్నా, ఒకటిన్నర శతాబ్దాల నాటి ఈ పరిణామ దశల్ని అధ్యయనం చేస్తే, సమాజ స్వరూపాన్ని సాహిత్యంలో యిమిడ్చే ప్రయత్నాలు బహునెమ్మదిగా ఫలితాన్ని సాధించాయని విదితమౌతుంది.

ఈ దిశలో, ఆదికవి నన్నయగారి నివాసస్థానమైన రాజమహేంద్రవరము ఆనాటి నుంచి ఈనాటి వరకూ సాహిత్య రంగంలో యితోధికమైన మార్పులు తీసుకువస్తూనే ఉంది. ఊరి పేరు ఊరి చరిత్ర మీదా, ఆ చరిత్రకు కారకులైన ప్రజల మీదా ఆధారపడి ఉంటుంది కాబట్టి, సాహిత్యపరంగా రాజమహేంద్ర వరానికీ ఖ్యాతి రావడం వెనుక ఎందరో విద్వత్కవుల ప్రతిభా పాటవలూ, ప్రయాసలూ ఉన్నాయి.

అటువంటి వారిలో స్వర్గీయ బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారొకరు. గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, కారుమూరు గ్రామ వాసులైన అప్పయ్య శాస్త్రి, శ్రీమహాలక్ష్మమ్మ దంపతులకు కలిగిన అయిదుగురు పుత్ర సంతానంలో వాసుదేవశాస్త్రిగారు ద్వితీయులు. వీరి జననం 1851వ సంవత్సరం, జూన్ నెల ఒకటో తారీఖున జరిగింది. శాస్త్రిగారి బాల్యమంతా కారుమూరులోనే జరిగింది. ఊరి బడిలో చదువు కొనసాగిస్తూనే, యింటి వద్ద పినతండ్రి, మేనబావల ఆధ్వర్యంలో సంస్కృతాంధ్ర భాషాధ్యయనాన్నీ, వేద పఠనాన్నీ కొనసాగించారు. గుంటూరులో ఒక సంవత్సరం ఆంగ్లవిద్యనభ్యసించి, 1871-73లో మచిలీపట్నం నోబుల్ కళాశాలలో ఎఫ్.ఏ. (ఫెలో ఆఫ్ ఆర్ట్స్ అంటే యిప్పటి ఇంటర్మీడియేట్) చదివి రాష్ట్ర ప్రథముడిగా ఉత్తీర్ణులయ్యారు.

వాసుదేవశాస్త్రిగారి తండ్రి వ్యాపార నిమిత్తం 1872లో తమ మకాం రాజమహేంద్రవరానికి మార్చారు. ఎఫ్.ఏ. పరీక్ష పాసయిన వెంటనే శాస్త్రిగారికి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉద్యోగం లభించింది. సాహిత్య జిజ్ఞాసతో పొంతన లేని కారణంగా ఒక నెల రోజుల్లోనే ఆ ఉద్యోగాన్ని వదులుకొన్నారు. అప్పటి రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలైన 'మెట్కాఫ్' దొరగారు ఈయన ప్రతిభను గుర్తించి అధ్యాపకునిగా నియమించారు. 1874లో శాస్త్రిగారు తమ అధ్యాపకవృత్తిని ఆరంభించారు. ఓ పక్క అధ్యాపక వృత్తిని కొనసాగిస్తూనే, మరొక పక్క స్వయంకృషితో చదువుతూ 1877లో బి.ఏ. పట్టా పొందారు. వారి బంధుమిత్రుల పరివారంలో శాస్త్రిగారు ప్రప్రథమ పట్టభద్రుడు కావడంతో బి.ఏ. గారని పిలవడం ప్రారంభించారు. శాస్త్రిగారికి గ్రంథపఠనంలో ఆసక్తి మెండు. సంస్కృతాంధ్ర సాహిత్య ప్రక్రియల్నీ, వ్యాకరణాన్నీ క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూనే వచ్చారు. ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత భాషలలో పండితుడైన కారణంగా భాషా శాస్త్రాన్ని బోధించే స్థాయి కెదిగిపోయారు. అంతేకాక గణిత శాస్త్రాన్ని కూడా బోధించేవారు. శాస్త్రిగారి బహుముఖప్రజ్ఞ విద్యారంగంలో ఎందరి ప్రశంసలనో అందుకొంది.

శాస్త్రిగారు దయార్ద్ర హృదయులు. ఎందరో పేద విద్యార్థులకు తమ యింటనే భోజన, వసతి సదుపాయాలేర్పరిచారు. కొంతమందికి ఆర్థిక సహాయం అందజేశారు. శాస్త్రిగారు విద్యారంగంలోనే పదోన్నతితో పాటు పలు బాధ్యతాయుతమైన విధి నిర్వహణలు చేశారు. ఈ నిర్వహణల అనంతరం తిరిగి ఆయనను అధ్యాపక వృత్తిలోకి పంపారు. ఎందరో శిష్యులను శాస్త్రిగారు తీర్చిదిద్దారు. మద్రాసు క్రిష్టియన్ కళాశాల ఆంధ్ర పండితులు సుసర్ల అనంతరావుగారు, 'సాక్షి' గ్రంథకర్త

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఎలక్ట్రాన్

వర్ధంతి: ఫిబ్రవరి 18

## తొలి తెలుగు కథానాయిక

# సురభి కమలాబాయి

"హోరి భగవంతుడా, ఓ కొడుకుని ఇమ్మంటే ఇటువంటి రాక్షసుణ్ణి ఇచ్చావేమిటీ" అంటూ 'పాతాళభైరవి' (51)లో కథానాయకుడు తోటరాముణ్ణి, విసుకున్న తల్లి; అన్ని విధాల ఆరాలు తీసి, విషయాల్ని రాబట్టి, చెప్పాల్సింది చెప్పి, తిప్పాల్సిన మూతి తిప్పి, "అయినా ఒకరి సంగతి నాకెందుకులే, ఎవరెట్లా పోతే నాకేం" అంటూ జారుకునే జాణ (మల్లీశ్వరి, 51); "పారూ.... అయినవాళ్ళు ఇంటికి వస్తే అలాగేనా మర్యాద చేసేది" అంటూ "దేవదాసు" (53)లో పార్వతిని మందలించిన బామ్మ - ఈ తరహా పాత్రల్ని అత్యంత సహజంగా నటించడంలో అందెవేసిన నటి సురభి కమలాబాయి. తొలి తొలుకు టాకీ చిత్రం "భక్త ప్రహ్లాద" (31)లో లీలావతి పాత్ర ధరించింది కమలాబాయి. అలా తెలుగు సినిమాకు ఆడుతూ, పాడుతూ పరిచయమైన తొలి కథానాయిక ఆమె.

అది 1908వ సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీ.

లవకుశ నాటకం రంగస్థలం మీద జరుగుతోంది. కొన్ని వేల మంది నాటకాభిమానులు నాటకంలో లీనమైపోయారు. సురభి వెంకూబాయి సీతగా నటిస్తున్నారు. లక్ష్మణుడు సీతాదేవిని అరణ్యాలలో వదిలి తన దారిన తాను వెళ్ళిపోయాడు. ఆవేదనతో విలపిస్తున్న సీతాదేవిని వాల్మీకి చూశాడు. 'రామ్మ! నా ఆశ్రమానికి' అంటూ తీసుకెళ్ళాడు. సీత ఆయనతో వెళ్ళింది. అక్కడి వరకు బాగానే వుంది. సీత అక్కడే లవకుశులను ప్రసవిస్తుంది. తర్వాతి 'సీను' అదే. సీతకు నిజంగానే నొప్పులు ప్రారంభమయ్యాయి. ఆమె పద్యం పాడుతూనే వుంది. ఇంతలో ముని కన్యలు, సీత ప్రేక్షకులకు కనిపించకుండా తెర పట్టుకుని



అడ్డంగా నిలబడ్డారు. రెండు నిముషాల్లో 'కేర్' మన్న పాపాయి అరుపులు! అందరూ 'ఆహా ఎంత సహజంగా చూపుతున్నారు లవకుశుల జననం' అని ఆశ్చర్యపోయేంతలోనే వేదిక మీద పాప. అప్పుడర్థమైంది - అది నాటకం కాదనీ, నిజమేననీ.... ఎవరి జేబుల్లో ఎంత వుంటే అంతా వేదిక మీదకి విసిరారు ప్రేమతో!

అలా జన్మించిన పాపాయే సురభి కమలాబాయి. విశేషమేమంటే, ఆమె తన పుట్టుకతోనే సంపాదన ప్రారంభించడం! ఇది నిజంగా విశేషం.

రంగస్థలం మీదే జన్మించిన కమలాబాయికి నటన వెన్నతో పెట్టిన విద్య అయింది. ఆమె తండ్రి కృష్ణాజీరావు స్వయంగా నాటక కంపెనీ నిర్వహించేవారు. బాగా చిన్నతనంలోనే కృష్ణుడు, ప్రహ్లాదుడు, లోహితాస్యుడు వేసిన కమలాబాయి యుక్త వయసొచ్చాక మగపాత్రలను పోషించడం మానేసి స్త్రీ పాత్రలను చేపట్టింది. పాత్రలనన్నిటినీ స్త్రీలే నిర్వహించిన 'సావిత్రి' నాటకంలో ఆమెది సావిత్రి భూమిక. ఆ రోజుల్లో ఆ నాటకం బాగా విజయవంతమైంది.

అప్పట్లో ఒకే ప్రొజెక్టరుతో మూకీ సినిమాలు ప్రదర్శించేవారు. రీలుకు రీలుకు మధ్య సినిమా తప్పనిసరిగా ఆగిపోయేది. ఆ వ్యవధిలో స్థానిక కళాకారులతో పాటలు, పద్యాలు పాడించేవారు. ఆ అవకాశాన్ని చేజిక్కించుకున్న కమలాబాయి ప్రేక్షకులు హాలు దాటిపోకుండా పాటల్లో, నృత్యంలో నిమగ్నమయ్యేలా తన ఆటా, పాటా ప్రదర్శిస్తూ ఆమె తెరపక్కనే నటించే అవకాశం పొందారు.

1931లో టాకీ యుగం ప్రారంభమయ్యాక ఆమె దృష్టి నాటకరంగం మీది నించి సినిమారంగం మీదికి మళ్ళింది. మొట్టమొదటి తెలుగు చిత్రం - "భక్త ప్రహ్లాద"లో కమలా బాయిది లీలావతి పాత్ర. మునిపల్లె సుబ్బయ్య హిరణ్యకశిపుడు. ఆ రోజులను, ఆ అనుభవాలను నెమరు వేసుకుంటూ ఆమె ఇలా అంది:

"ఆ రోజుల్లో సినిమాల్లో ఇప్పటిలాగా గ్లిసరిన్ పెట్టుకుని ఏడ్చేవాళ్ళు కాదు. నటీనటులు స్వతస్సిద్ధంగానే ఏడ్చేవారు. మొత్తానికి అలాంటి 'మూడ్' తెచ్చుకోడానికి కొంత కాల వ్యవధి పడుతుండేది మాకు. వెక్కిళ్ళతో ఏడవడం ఆ రోజుల్లో పరిపాటి. మొట్టమొదటి రోజు నేను 'పరితాపభారం' అన్న పాటతోనే ప్రారంభించా. అసలు షూటింగు ప్రారంభమే ఆ రోజు. అలా తొలి తెలుసు సినిమా నా పాటతో ప్రారంభంకావడం నా అదృష్టం. ఆ రోజుల్లో ప్లేబాక్ పద్ధతి లేదు. ఆర్కెస్ట్రా మాకు కొంచెం దూరాన వుండేది. సంగీత దర్శకుడు హెచ్.ఆర్. పద్మనాభశాస్త్రి. నా మాటను, పాటను, నటనను చూసి, దర్శకుడు హెచ్.ఎం. రెడ్డి మెచ్చుకున్నారు. ఆ రోజుల్లో నటీనటులంతా సుమారు ఇరవై గంటలు పనిచేస్తుండేవాళ్ళు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# శ్రీ పార్థివనామ సంవత్సర దీపావళి సందర్భంగా
# శ్రీమతి నరశిపురం ఆదిలక్ష్మి విశ్లేషణాత్మక నవలల పోటీ

## మొత్తం బహుమతులు : రు. 70,000/-

ఆధునిక ఆంగ్ల సాహిత్యంలో విషయ సంపద పుష్కలంగా గుప్పించిన విశ్లేషణాత్మక నవలలు ప్రచురింపబడి, అనేక ప్రపంచ భాషలలో అనువదింపబడి మిలియన్ల కొద్దీ ప్రతులు అమ్ముడుపోతున్నాయి. ఏ విషయాన్నిగానీ, వ్యవస్థనుగానీ తీసుకుని రాసినా అవి ఆ నవల కథాకథనంలో ఇమిడిపోయి ఉండడం, ఆపకుండా చదివించే శిల్పం ఉండడం, ఆ నవలల విజయానికి ముఖ్య కారణాలు.

ఆర్థర్ హెయిలీ 'హోటల్', 'ఎయిర్‌పోర్ట్', 'ద ఈవెనింగ్ న్యూస్' నవలల్లో ఆయా వ్యవస్థల గురించీ; ఇర్వింగ్ వాలెస్ 'ద సెవెంత్ సీక్రెట్'లో హిట్లర్ ఆనాడు బ్రతికి బయటపడి ఉండి ఉంటే అన్న అంశం గురించీ; జెఫ్రీ ఆర్చర్ 'ద ప్రాడిగల్ డాటర్'లో విదేశీ రాయబార వ్యవస్థ గురించీ; జాన్ గ్రిషమ్ అమెరికా న్యాయ వ్యవస్థ గురించీ అత్యద్భుతంగా వివరిస్తారు.

ఇలాంటి ప్రయత్నం కొంతలో కొంత తెలుగులోనూ జరిగింది. యండమూరి వీరేంద్రనాథ్ 'స్టాక్ హోమ్' గురించీ; సూర్యదేవర రామ్మోహనరావు 'మోడలింగ్' గురించీ; స్పార్టకస్ 'పోలీసు వ్యవస్థ' గురించీ; డా. కొమ్మూరి వేణుగోపాలరావు 'హౌస్ సర్జన్' గురించీ; డా॥ చిత్తర్వు మధు వైద్యవృత్తిలోని వివిధ అంశాలను స్పృశిస్తూ 'ఐసిఐసియు', 'బై బై పోలీనియా'; వెబ్‌సైట్ల గురించి 'సాలెగూడు' రాశారు.

అయినా మరింత స్పష్టతతో విశ్లేషణాత్మక నవలలు తెలుగులో రావాలన్న ఆకాంక్షతో, ఆశాభావంతో శ్రీ నరశిపురం మురళీమోహన్‌గారు తన తల్లిగారి పేరిట ఈ నవలల పోటీ నిర్వహించడానికి ముందుకు వచ్చారు. శ్రీమతి ఆదిలక్ష్మిగారు 83సం॥ వయసులో కూడా సంపూర్ణారోగ్యంతో తన పనులు తాను చేసుకుంటూ, ఈనాటికీ అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు చదువుతూ కొంగ్రొత్త విషయాలకోసం అన్వేషించే నిత్య పఠన పిపాసి.

తెలుగు నవలా రచయితలు క్రొత్త క్రొత్త వ్యవస్థలనూ, విషయాల్నీ ఎంపిక చేసుకుని కూలంకషంగా అధ్యయనం చేసి అపురూపంగా రాయాలన్నది నిర్వాహకుల అభిమతం! ఉదాహరణకు సైబర్ క్రైమ్‌లు; ఇ-బ్యాంకింగ్ ఉపయోగాలు - బలహీనతలు - నేరాలు; సాఫ్ట్‌వేర్ రంగం; గత చరిత్రలోని, పురాణాల్లోని విశేషాంశాలను నేటి సమాజ స్థితిగతులకు అన్వయిస్తూ.... ఇలా లెక్కకు మించిన అంశాలు ద్యోతకమవుతాయి. ఇలాటివే కాక విలక్షణమైన మరే విషయాన్నైనా ఎంచుకునే స్వేచ్ఛ రచయితలకు ఉంది. కావల్సింది నిజాయితీతో కూడిన పరిశోధన, చకచకా చదివించేటటువంటి శైలి, శిల్పాల మీద పట్టు. అవి మన రచయితల్లో చాలామందికి పుష్కలంగా ఉన్నాయనీ, వాటికి ఈ పోటీ పదును పెట్టగలదని ఆశించడం అత్యాశ కాదు గదా!

*నియమాలు, నిబంధనలు :*

1. ఆంగ్ల నవలలను ఆదర్శంగా తీసుకోవచ్చుగానీ అనుసరించడం తగదు.
2. కథా వస్తువును బట్టి నిడివి. ఉజ్జాయింపుగా 250 పేజీలు, కేటాయించుకుంటే సరిపోతుంది. ఇంతకు ఎక్కువైనా, తగ్గినా పేచీ మాత్రం ఉండదు.
3. చివరగా ఎంపికైన నవలల సంఖ్యను బట్టీ, స్థాయిని బట్టీ బహుమతి మొత్తాలు నిర్ణయించడం జరుగుతుంది.
4. నవలలను 'ఐ లిప్'లో చేసినవైతే 'సాఫ్ట్‌కాపీ' పంపితే సరిపోతుంది. లేదంటే మామూలుగా ఒక ప్రక్క వ్రాసి పంపినా అభ్యంతరం ఉండదు.
5. వ్రాత ప్రతి మీద రచయిత పేరు గానీ, చిరునామాగానీ రాయకూడదు. విడిగా రాసి పంపాలి.
6. నవల ఎంపికకాని పక్షంలో రిజిష్టర్డ్ పార్సిల్ పోస్టు ద్వారా త్రిప్పి పంపడానికి సరిపడ్డ పోస్టల్ స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవర్ను జతచేయాలి.
7. పోటీలో బహుమతి పొందిన నవలలు 'రచన'లో సీరియల్‌గా ప్రచురింపబడతాయి. ఆ మీద నిర్వాహకుల వెసులుబాటును బట్టి పుస్తక రూపంలో కూడా ప్రచురింపబడే అవకాశం ఉంది. ఇందుకుగాను ప్రత్యేకించి పారితోషికం అంటూ ఉండదు. పుస్తక రూపంలో వచ్చినట్లైతే రచయితకు ఇరవై అయిదు కాపీలు పంపబడతాయి.
8. పోటీకి వచ్చిన నవలలు ఏవీ బహుమతి పొందడానికి తగిన స్థాయిలో లేవనుకుంటే పోటీని రద్దు చేసే హక్కు నిర్వాహకులకు ఉంటుంది.
9. ఈ పోటీ నిర్వహణలో తుది నిర్ణయం 'రచన' సంపాదకులదే!

*ముఖ్యగమనిక :* ఈ పోటీకి నవలలు తయారు చేయడానికి రచయితలకు స్పష్టంగా "ఏడు నెలల" గడువు ఇస్తున్నాము.

ఫలితాలు 'దీపావళి సంచిక'లో ప్రచురింపబడతాయి.

నవలలు పంపవలసిన చిరునామా : సంపాదకుడు, 'రచన' మాసపత్రిక

1-9-286/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

## ముగింపు తేదీ : 31-7-2005

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | అమెరికా బేతాళుడి కథలు *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - 2000 | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | జనారణ్యం *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 20. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 22. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 24. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 29. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 32. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 33. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | అమెరికా తెలుగు కథానిక | 29 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044